1. धनुर्भङ्गः

आदिकवि वाल्मीकिः

పరిచయం :-

ప్రస్తుత పాఠ్యభాగం ఆదికవియైన మహర్షి వాల్మీకి రచించిన శ్రీమద్రామాయణంలోని బాలకాండంలో 67వ సర్గం నుండి గ్రహింపబడినది. భారతీయ సాహిత్యానికి ఆధారశిలారూపమైన 24 వేల శ్లోకాల పరిమితమైన 7 కాండములతో కూడిన రామాయణమే సంస్కృతంలో ఆదికావ్యము. వాల్మీకి కంటే మించిన ప్రభావముగల కవి, ప్రశంసింపదగినవాడు ఎవ్వడు ఇంతవరకు లేడు. ఇకమీదట ఉండబోడు. నైతిక మూల్యములచే పవిత్రమైన జీవనం లేదా లౌకిక సుఖజీవనం రెండింటిలో ఏది మానవుడు అపేక్షించునది అను విషయంలో రామునివలె ఉండవలెను, రావణుని వలె కాదని భారతీయుల ఘోష. అట్లు వాల్మీకి స్వ కవితా ప్రభావముచే మానవ జీవన స్వరూపమును అనుశాసించాడు. ప్రసన్న గంభీరమైన యితని శైలి కరుణరసపూర్ణమై పఠనములో, గానములో మధురాతి మధురముగా విరాజిల్లుచున్నది.

ప్రస్తుత పాఠ్యభాగంలో విశ్వామిత్రుని వచనముచే శివధనస్సును తీసుకొని వచ్చుటకు మంత్రులనుద్దేశించి జనక మహారాజు యొక్క ఆదేశము, రామలక్ష్మణులకు ధనస్సును చూపుమని విశ్వామిత్రునితో జనకుడు కోరుట. రాముడు ధనస్సును విరుచుట, జనకుడు దశరథమహారాజును తీసుకొని వచ్చుటకు తన మంత్రులను అయోధ్యకు పంపించుట మొదలగు విషయములు ఇందులో ప్రతిపాదింపబడినవి.

निबन्ध प्रश्नाः

1. रामेण कृतं धनुर्भङ्गं निरूपयत ।
2. धनुर्भङ्गः इति पाठ्यभागस्य सारांशं लिखत ।
3. भगवन्दृष्टवीर्यो मे रामो दशरथात्मजः इति जनकस्य वचनानां पूर्वापर सन्दर्भं विशदयत।

కవిపరిచయం :-

"धनुर्भङ्गः" అను ప్రస్తుత పాఠ్యభాగం "आदिकवि वाल्मीकिः" చేత రచించబడిన "रामायण महाकाव्यम्" లోని "बालकाण्डः" నుండి స్వీకరించబడినది.

మానవతా విలువల గూర్చి తెలియజేసే మహత్తరమైన గ్రంథమే శ్రీమద్రామాయణం. ఇది భారతీయ సనాతన సంస్కృతికి అక్షర దర్పణం. విష్ణుమూర్తియే దశరథపుత్రుడుగా రావణ సంహారం కొరకు జన్మించాడు. అట్టి శ్రీరామచంద్రుడు అందరికీ ఆదర్శప్రాయుడు. మునిశ్రేష్ఠుడుగా, ధర్మతత్పరుడుగా బ్రహ్మర్షిగా కీర్తింపబడిన విశ్వామిత్ర మహర్షి తన యాగ సంరక్షణానంతరం రామ లక్ష్మణులను వెంటబెట్టుకొని మిథిలానగరానికి చేరుకోగా, జనకమహారాజు వారికి స్వాగతం పలికి విధివిధానంగా పూజించెను. అంతట విశ్వామిత్రుడు ఓ జనకమహారాజా వీరు దశరథమహారాజు కుమారులు. జగత్ప్రసిద్ధులైన క్షత్రియవీరులు వీరికి మీదగ్గరున్న శ్రేష్ఠమైన ధనుస్సును చూపించమని పలుకగా జనకుడు మిక్కిలి ప్రభావం కలిగిన శివధనుస్సు యొక్క గొప్పతనాన్ని గూర్చి వివరించి ఈ శివధనుస్సును ఎక్కు పెట్టిన వారికి అయోనిజయైన నా కుమార్తె అగు సీతాదేవిని ఇచ్చి వివాహం చేసెదనని ప్రతిజ్ఞ చేసితినని పలికెను.

Scanned with OKEN Scanner

జనకమహారాజుధనుస్సును తీసుకురమ్మని మంత్రులకు ఆజ్ఞాపించుట:-

జనకమహారాజు మాటలు విన్న విశ్వామిత్ర మహర్షి ఓ రాజా! శ్రీరామునికి ఆ ధనుస్సును చూపించుము అని పలికెను. అంతట జనక మహారాజు గంధ పుష్పమాలలతో చక్కగా అలంకరించబడియున్న ఆ దివ్య ధనుస్సును తీసుకొని రమ్ము అని మంత్రులకు ఆజ్ఞాపించెను. మంత్రులు వెంటనే నగరానికి ప్రవేశించి ఆ ధనుస్సును ముందుంచుకొని బయలుదేరి వచ్చిరి. మంచి బలం కలిగినవారు దీర్ఘకాయులైన ఐదువేల మంది పురుషులు ఆ ధనుస్సు ఉంచిన పెట్టెను అతి కష్టం మీద తీసికొనివచ్చి, ఓ రాజా! నీవు దేనిని శ్రీరామునికి చూపదలచుచున్నావో అట్టి ధనుస్సు ఇదిగో అని చూపించిరి.

धनर्दर्शय रामाय इति होवाच पार्थिवम् ।

జనకుడు ధనుస్సును గూర్చి వివరించుట :-

మంత్రులు తీసుకొనివచ్చిన ధనుస్సును చూపించుచూ, జనకమహారాజు మహాత్ముడైన విశ్వామిత్రునికి, రామలక్ష్మణులవారికి చేతులు జోడించి ఈ విధంగా పలికెను.

ఓ విశ్వామిత్ర మహర్షీ! ఈ ధనుస్సు మా పూర్వీకులైన మహారాజులందరిచేత పూజింపబడిన దివ్య ధనుస్సు. సీతాదేవిని పరిణయ మాడగోరిన మహావీరులైన ఎందరో రాజులు ధనుస్సు ఎక్కుపెట్టుటలో విఫలులైరి. అంతేకాదు సమస్త దేవతలుగాని, అసురులుగాని, రాక్షసులుగాని, అగ్రశ్రేణికి చెందిన గంధర్వులు, యక్షులు, కిన్నెరలు కూడా ధనుస్సును వంచుటకుగాని అల్లెత్రాడును కట్టడానికిగాని, బాణమును సంధించడానికిగాని, అల్లెత్రాడును లాగడానికిగాని, కదల్చుటకుగాని శక్తి హీనులైరి. అటువంటిది మానవులకు శక్తి ఎక్కడిది?

ఓ మునిశ్రేష్ఠా! ఈ ధనుస్సును రాజపుత్రులకు చూపించుము అనెను.

नैतत्सुरगणाः सर्वे नासुरा न च राक्षसाः।

శ్రీరాముడు ధనుస్సును విరుచుట :-

జనకుని మాటలను విన్న విశ్వామిత్ర మహర్షి నాయనా! రామా! ఆ ధనుస్సును చూడుము అని పలికెను. ఆ మహర్షి ఆదేశం ప్రకారం శ్రీరాముడు ధనుస్సు ఉన్న ఆ పెట్టెను తెరిచి ధనుస్సును చూచి ఇట్లు పలికెను.

ఓ మహర్షీ! ఈ శ్రేష్ఠమైన ధనుస్సును నేను నా చేతితో తాకి చూచెదను. అట్లే కదుల్చుటకు, వీలైతే ఎక్కుపెట్టుటకు ప్రయత్నించెదను అని పలికెను. అప్పుడు జనకమహారాజు, విశ్వామిత్రుడు ఇరువురూ సరే అలాగే చేయుము అని పలుకగా ధర్మాత్ముడైన, రఘునందనుడైన ఆ శ్రీరాముడు వేలమంది జనులు చూచుచుండగానే ఆ ధనుస్సును అవలీలగా మధ్యభాగలో హస్తంతో పట్టుకొని అల్లెత్రాడును లాగి ధనుస్సును విరిచెను. ఆ ధనుస్సు విరిగినప్పుడు శబ్దం పిడుగుపాటు శబ్దంతో సమానంగా ఉండెను. పర్వతాలు బ్రద్దలైనట్లు భూమి అదిరెను. ఆ శబ్దానికి విశ్వామిత్రుడు, జనకమహారాజు, రామలక్ష్మణులు తప్ప మిగిలిన వారంతా మూర్ఛిల్లి క్రిందపడిరి.

आरोपयत्स धर्मात्मा सलीलमिव तद्धनुः।

జనక మహారాజు ప్రతిజ్ఞ నెరవేరుట :-

జనులందరూ పూర్వస్థితికి వచ్చిన తరువాత మాటలలో నేర్పరియైన జనకమహారాజు కంగారులేనివాడై విశ్వామిత్రునితో ఇట్లు పలికెను.

భగవత్ స్వరూపుడైన ఓ మహామునీ! దశరథుని కుమారుడైన శ్రీరాముని యొక్క పరాక్రమమును ప్రత్యక్షంగా చూచితిని. ఇది

Scanned with OKEN Scanner

అత్యద్భుతం. ఊహింపశక్యం కానిది. నా కుమార్తె అగు సీత దశరథుని పుత్రుడైన శ్రీరాముని భర్తగా పొంది మా వంశానికి కీర్తిని తీసుకొని రాగలదు. ఓ మహామునీ! పరాక్రమవంతునికే సీత భార్య అగును అను నా ప్రతిజ్ఞ ఇప్పుడు నెరవేరినది. నా ప్రాణంతో సమానమైన నా కుమార్తెను శ్రీరామునికిచ్చి వివాహం చేసెదను.

अत्यद्भुतमचिन्त्यं च अतर्कितमिदं मया ।

జనకుడు విశ్వామిత్రుని ఆమోదమును కోరుట :-

ఓ మహర్షీ! మీరు నాకు ఆజ్ఞ ఇచ్చినట్లైతే నామంత్రులు రథమును అధిరోహించి వెంటనే అయోధ్యా నగరానికి వెల్లెదరుగాక. వెళ్ళి పరాక్రమాన్ని ప్రదర్శించిన శ్రీరామునికే సీతను ఇవ్వాలని నిర్ణయించిన సీతాదేవి పరిణయ వృత్తాంతాన్ని సవినయంగా వివరించెదరు. అలాగే మీ సంరక్షణలో ఉన్న రామలక్ష్మణుల గూర్చి వివరించి ఆయనను సంతృప్తి పరచి మా నగరానికి తీసుకొని వచ్చెదరు అప్పుడు మీ కీర్తి కాంతులు కూడా ప్రకాశించుగాక అని పలుకగా విశ్వామిత్రుడు జనకునికి తన ఆమోదమును తెలిపెను.

मम कौशिक भद्रं ते अयोध्यां त्वरिता रथैः।

ఉపసంహారం :-

విశ్వామిత్రుని ఆమోదమును పొందిన జనకమహారాజు తన మంత్రులను పిలిపించి, వారికి శుభ ఆహ్వాన పత్రికలను ఇచ్చి దశరథమహారాజు దగ్గరకు వెళ్ళి జరిగిన వృత్తాంతమునంతయు వివరించి వారిని సంతృప్తి పరచి మిథిలా నగరానికి తీసుకొనిరావడానికి అయోధ్యనగరానికి పంపెను.

Scanned with OKEN Scanner

लघुप्रश्नाः

1. धनुर्दर्शय रामाय इति कः पार्थिवम् उवाच?

Ans. धनुर्दर्शय रामाय इति विश्वामित्रः पार्थिवम् उवाच।

2. धनुरानीयनाम् इति जनकः कान् व्यादिदेश?

Ans. धनुरानीयनाम् इति जनकः सचिवान् व्यादिदेश।

3. कतिचक्रां मञ्जूषां शतानि पञ्चाशद् नराः समूहुः?

Ans. अष्टचक्रां मञ्जूषां शतानि पञ्चाशद् नराः समूहुः।

4. वत्स राम धनुः पश्य इति कः राघवम् अब्रवीत् ?

Ans. वत्स राम धनुः पश्य इति विश्वामित्रः राघवम् अब्रवीत् ।

5. वीर्यशुक्ला सीतेति कस्य प्रतिज्ञा सत्या जाता?

Ans. वीर्यशुक्ला सीतेति जनकमहाराजस्य प्रतिज्ञा सत्या जाता।

6. कस्य सीता प्राणैर्बहुमता?

Ans. जनकस्य सीता प्राणैर्बहुमता।

7. रामायणे कति काण्डाः सन्ति?

Ans. रामायणे सप्तकाण्डाः सन्ति ।

8. धनुर्भङ्गः केन विरचितम्?

Ans. धनुर्भङ्गः वाल्मीकिना विरचितम् ।

Scanned with OKEN Scanner

సందర్భవాక్యములు

1. इदं धनुर्वरं राजन्पूजितं सर्वराजभिः।

कविपरचिय: - ఈ వాక్యం "आदिकवि वाल्मीकिः" చేత రచించబడిన "श्रीमद्रामायणम्" నందలి "बालकाण्डम्" నుండి స్వీకరించబడిన "धनुर्भङ्गः" అను పాఠ్యభాగం లోనిది.

सन्दर्भः :- జనకమహారాజుగారి ఆజ్ఞమేరకు మంత్రులు ధనస్సు ఉన్న పెట్టెను తీసుకొని వచ్చి అతనితో ఇట్లు పలికిన సందర్భంలోనిది.

भावः :- రాజులలో శ్రేష్ఠుడైన ఓ మిథిలాధిపతీ! నీవు దేనిని రామునికి చూపదలచుకున్నావో అట్టి సర్వరాజ పూజితమగు ధనుస్సు ఇదిగో అని పలికిరి.

2. नैतत्सुरगणाः सर्वे नासुरा त च राक्षसाः।

कविपरचिय: - ఈ వాక్యం "आदिकवि वाल्मीकिः" చేత రచించబడిన "श्रीमद्रामायणम्" నందలి "बालकाण्डम्" నుండి స్వీకరించబడిన "धनुर्भङ्गः" అను పాఠ్యభాగం లోనిది.

सन्दर्भः :- జనకమహారాజుగారు ధనుస్సు యొక్క గొప్పతనాన్ని ఉద్దేశించి విశ్వామిత్రుని తోను, రామలక్ష్మణులతో ఇట్లు పలికిన సందర్భంలోనిది.

भावः :- సురగణములు గాని, అసురులుగాని, రాక్షసులుగాని, గంధర్వులు గాని, యక్షులు గాని, కిన్నరులుగాని ఈ ధనుస్సును ఎక్కుపెట్టలేక పోయిరి.

3. दर्शयैतन्महाभाग अनयोः राजपुत्रयोः।

कविपरचिय: - ఈ వాక్యం "आदिकवि वाल्मीकिः" చేత రచించబడిన "श्रीमद्रामायणम्" నందలి "बालकाण्डम्" నుండి స్వీకరించబడిన "धनुर्भङ्गः" అను పాఠ్యభాగం లోనిది.

सन्दर्भः :- జనక మహారాజు విశ్వామిత్రునితో ధనుస్సును గూర్చి ఇట్లు పలికిన సందర్భంలోనిది.

भावः :- ఓ మునిశ్రేష్ఠా అట్టి ఈ ధనుస్సును తీసుకొని వచ్చినారు. దీనిని రాజపుత్రులకు చూపుము.

4. आरोपयत्स धर्मात्मा सलीलि मिव तद्धनुः।

कविपरचिय: - ఈ వాక్యం"आदिकवि वाल्मीकिः" చేత రచించబడిన "श्रीमद्रामायणम्" నందలి "बालकाण्डम्" నుండి స్వీకరించబడిన "धनुर्भङ्गः" అను పాఠ్యభాగం లోనిది.

सन्दर्भः :- జనక మహారాజు, విశ్వామిత్రుడు రామునికి అనుమతివ్వగా రాముడు ధనుస్సును ఎక్కుపెట్టు సందర్భంలోనిది.

भावः :- ధర్మాత్ముడైన ఆ రఘునందనుడు వేలకొలది జనులు చూచు చుండగానే ఆ ధనుస్సును అనాయాసంగా ఎక్కుపెట్టెను.

Scanned with OKEN Scanner

5. वर्जयित्वा मुनिवरं राजानं तौ च राघवौ ।

कविपरचियः - ఈ వాక్యం "आदिकवि वाल्मीकिः" చేత రచించబడిన "श्रीमद्रामायणम्" నందలి "बालकाण्डम्" నుండి స్వీకరించబడిన "धनुर्भङ्गः" అను పాఠ్యభాగం లోనిది.

सन्दर्भः :- రాముడు ధనుస్సును విరవగా వచ్చిన శబ్దం పిడుగుపాటువలె, పర్వతం బద్దలైనట్లుకాగా అందరూ మూర్ఛిల్లిన సందర్భంలోనిది.

भावः :- విశ్వామిత్రుడు, జనకమహారాజు, రామలక్ష్మణులు తప్ప మిగిలిన జనులందరూ ఆ శబ్దానికి మూర్ఛితులై క్రిందపడిరి.

6. अत्यद्भुतमचिन्त्यं च अतर्कितमिदं मया ।

कविपरचियः - ఈ వాక్యం "आदिकवि वाल्मीकिः" చేత రచించబడిన "श्रीमद्रामायणम्" నందలి "बालकाण्डम्" నుండి స్వీకరించబడిన "धनुर्भङ्गः" అను పాఠ్యభాగం లోనిది.

सन्दर्भः :- రాముడు ధనుస్సును విరుచుటను చూచిన జనక మహారాజు విశ్వామిత్రునితో ఇట్లు పలికిన సందర్భంలోనిది.

भावः :- భగవత్ స్వరూపుడైన ఓ మహామునీ! దశరథుని కుమారుడైన రాముని వీర్య పరాక్రమమును ప్రత్యక్షంగా చూచితిని. ఇది అత్యద్భుతం. ఊహింపడానికి సాధ్యంకాని ఈ కార్యమిట్లు జరుగునని నేను అనుకోలేదు.

కంఠస్థ శ్లోకములు

1. नृणां शतानि पञ्चाशद्व्यायतानां महात्मनाम् ।

मञ्जूषामष्टचक्रां तां समूहुस्ते कथंचन ॥

మహాత్ములైన మంచి బలం కల, దీర్ఘకాయులును అగు యాభైవందల మంది పురుషులు (ఐదువేల మంది) పురుషులు ఆ ధనుస్సు ఉంచిన పెట్టెను అతికష్టంగా తీసుకుని వచ్చిరి.

2. क्व गतिर्मानुषाणां च धनुषोऽस्य प्रपूरणे ।

आरोपणे समायोगे वेपने तोलनेऽपि वा ॥

ఈ ధనుస్సును వంచుటకుగాని, అల్లెత్రాడు కట్టుటకుగాని, బాణము సంధించుటకు గాని, అల్లెత్రాడును లాగుటకుగాని, కదల్చుటకుగాని మనుష్యులకు శక్తి ఎక్కడిది?

3. विश्वामित्रः सरामस्तु श्रुत्वा जनकभाषितम् ।

वत्स राम धनुः पश्य इति राघवमब्रवीत् ॥

ధర్మాత్ముడైన విశ్వామిత్రుడు జనకుని మాటలను విని వత్సా! రామా! ఆ ధనుస్సును చూడుము అని రామునితో పలికెను.

Scanned with OKEN Scanner

4. पश्यतां नृसहस्राणां बहूनां रघुनन्दनः॥

आरोपयत्स धर्मात्मा सलीलमिव तद्धनुः॥

ధర్మాత్ముడైన ఆ రఘునందనుడు వేలకొలది జనులు చూచు చుండగానే ఆ ధనుస్సును అనాయాసంగా ఎక్కుపెట్టెను.

5. भगवन्दृष्टवीर्यो मे रामो दशरथात्मजः।

अत्यद्भुतमचिन्त्यं च अतर्कितमिदं मया ॥

భగవత్ స్వరూపుడవైన ఓ మహాముని! దశరథుని పుత్రుడైన రాముని వీర్య పరాక్రమమును, ప్రత్యక్షంగా చూచితిని. ఇది అత్యద్భుతం. ఊహింపడానికి సాధ్యంకాని ఈ కార్యము ఇట్లు జరుగునని నేను అనుకోలేదు.

6. जनकानां कुले कीर्तिमाहरिष्यति मे सुता ।

सीता भर्तारमासाद्य रामं दशरथात्मजम् ॥

నా కుమార్తెయైన సీత దశరథుని పుత్రుడైన రాముని భర్తగా పొంది మా వంశమునకు కీర్తిని తీసుకొని రాగలదు.

Scanned with OKEN Scanner

ప్రతిపదార్థములు

1. **नृणां शतानि पञ्चाशद्व्यायतानां महात्मनाम् ।**
मञ्जूषामष्टचक्रां तां समूहुस्ते कथंचन ॥

कविपरिचयः :- ఈ శ్లోకము "आदिकवि वाल्मीकिः" చేత రచింపబడిన "रामायणमहाकाव्यम्" నందలి బాలకాండము నుండి స్వీకరింపబడిన "धनुर्भङ्गः" అను పాఠ్యభాగం లోనిది.

पदविभागः :- नृणां, शतानि, पञ्चाशत्, व्यायतानां, महात्मानाम्, मञ्जूषां, अष्टचक्रां, तां, समूहुः, ते, कथञ्चन ॥

अन्वयक्रमः :- महात्मानम्, व्यायतानां, नृणां, पञ्चाशद्, शतानि, अष्टचक्रां, मञ्जूषां, समूहुः, ते, तां कथंचन ।

प्रतिपदार्थः :- महात्मानम् - మహాత్ములైన, व्यायतानां - విశాలమైన శరీరము గల పొడవువారగు, नृणां - పురుషుల, पञ्चाशद् - యాబది, शत्वानि - వందలు, अष्टचक्रां - ఎనిమిది చక్రములు గల, मञ्जूषां - పెట్టెను, समूहुः - లాగుకొని వచ్చిరి, ते - వారు, ताम् - ఆ పెట్టెను, कथंचन - అతికష్టం మీద ।

भावः :- మహాత్ములైన మంచి బలం కల, దీర్ఘకాయులును అగు యాభైవందల మంది పురుషులు (ఐదువేల మంది) పురుషులు ఆ ధనుస్సు ఉంచిన పెట్టెను అతికష్టంగా తీసుకొని వచ్చిరి.

2. **क्व गतिर्मानुषाणां च धनुषोऽस्य प्रपूरणे ।**
आरोपणे समायोगे वेपने तोलनेऽपि वा ॥

कविपरिचयः :- ఈ శ్లోకము "आदिकवि वाल्मीकिः" చేత రచింపబడిన "रामायणमहाकाव्यम्" నందలి బాలకాండము నుండి స్వీకరింపబడిన "धनुर्भङ्गः" అను పాఠ్యభాగం లోనిది.

पदविभाघः :- क्व, गतिः, मानुषाणां, च, धनुषः, अस्य, प्रपूरणे,
आरोपणे, समायोगे, वेपने, तोलनेऽपि वा ।

अन्वयक्रमः :- अस्य, प्रपूरणे, अरोपने, समायोगे, वेपने, तोलनेऽपि।
मानुषाणम्, गतिः, क्व ।

प्रतिपदार्थः :- अस्य - ఈ ధనుస్సు యొక్క, प्रपूरणे - వంచుట యందు గాని, आरोपणे - అల్లెత్రాడును ఎక్కించుట యందు గాని, समायोगे - బాణము సంధించుట యందుగాని, वेपने - అల్లెత్రాడును లాగుటయందుగాని, तोलनेऽपि वा - కదుల్చుటకు గాని, मानुषाणाम् - మనుష్యులకు, गतिः - గతి, क्व - ఎక్కడ.

भावः :- ఈ ధనుస్సును వంచుటకుగాని, అల్లెత్రాడును కట్టుటకుగాని, బాణము సంధించుటకు గాని, అల్లెత్రాడును లాగుటకుగాని, కదుల్చుటకుగాని మనుష్యులకు శక్తి ఎక్కడిది?

3. **विश्वामित्रः सरामस्तु श्रुत्वा जनकभाषितम् ।**
वत्स राम धनुः पश्य इति राघवमब्रवीत् ॥

पदविभाघः :- विश्वामित्र, स, रामस्तु, श्रुत्वा, जकनकभाषतिम्।
वत्स, राम, धनु, पश्य, इति, राघवम्, अब्रवीत् ॥

अन्वयक्रमः :- धर्मात्मा, विश्वामित्रस्तु, जनकभाषितम्, श्रुत्वा, वत्स,
राम, धनुः, पश्य, इति, राघवम्, अब्रवीत् ।

प्रतिपदार्थः :- सरास्तु - శ్రీరామునితో కూడిన, विश्वामित्रः - విశ్వామిత్రుడు, जनकभाषितम् - జనకుని మాటను, श्रुत्वा - విని,

वत्स - నాయనా, राम - రామా, धनु: - ధనస్సును, पश्य - చూడుము, इति - అని राघवम् - రామునితో, अब्रवीत् - పలికెను.

भाव: :- శ్రీరామునితో కూడిన విశ్వామిత్రుడు జనకుని మాటలను విని వత్సా! రామా! ఆ ధనుస్సును చూడుము అని రామునితో పలికెను.

4. **पश्यतां नृसहस्त्राणां बहूनां रघुनन्दनः॥**
आरोपयत्स धर्मात्मा सलीलमिव तद्धनुः॥

पदविभाघः :- पश्यतां, नृसहस्त्राणां, बहूनां, रघुनन्दनः।
आरोपयत्स धर्मात्मा सलीलमिव तद्धनुः॥

अन्वयक्रमः :- धर्मात्मा, सः, रघुनन्दनः, बहूनां, नृसहस्त्रानां, पश्यतां, तत्, धनुः, सलीलमिव, अरोपयत्।

प्रतिपदार्थः :- धर्मात्मा - ధర్మాత్ముడైన, सः - ఆ, रघुनन्दनः - రాముడు, बहूनां - అనేకులైన, नृसहस्त्रानां - వేలకొలది జనులు, पश्यताम् - చూచుచుండగా, तत् - ఆ, धनुः - ధనుస్సును, सलीलमिव - అనాయాసంగా, आरोपयत् - ఎక్కుపెట్టెను.

भाव: :- ధర్మాత్ముడైన ఆ రఘునందనుడు వేలకొలది జనులు చూచు చుండగానే ఆ ధనుస్సును అనాయాసంగా ఎక్కుపెట్టెను.

5. **भगवन्दृष्टवीर्यो मे रामो दशरथात्मजः।**
अत्यद्भुतमचिन्त्यं च अतर्कितमिदं मया ॥

पदविभाघः :- भगवन्, दृष्टवीर्यो, मे, रामो, दशरथात्मजः, अत्युद्भुतं, अचिन्त्यं, च अतर्कितं, इदं, मया ।

Scanned with OKEN Scanner

अन्वयक्रमः :- भगवन्, दशरथात्मजः, रामः, मे, दृष्टवीर्यः, अत्यद्भुतं
अचिन्त्यं, इदं, मया, न तर्कितम्।

प्रतिपदार्थः :- भगवन् - పూజ్యుడా!, दशरथात्मजः - దశరథుని కుమారుడైన रामः - రాముడు, मे - నాచేత, दृष्टवीर्यः - చూడబడిన పరాక్రమము కలవాడు, अत्यद्भुतं - చాలా ఆశ్చర్యకరం, अचिन्त्यं - ఊహింపరానిదియు అగు, इदं - ఇది, मया - నాచేత, न तर्कितम् - ఊహింపబడలేదు.

भावः :- భగవత్ స్వరూపుడైన ఓ మహామునీ! దశరథుని పుత్రుడైన రాముని వీర్య పరాక్రమమున, ప్రత్యక్షంగా చూచితిని. ఇది అత్యద్భుతం. ఊహింపరానిదగు ఈ కార్యము ఇట్లు జరుగునని నేను అనుకోలేదు.

6. **जनकानां कुले कीर्तिमाहरिष्यति मे सुता ।**
सीता भर्तारमासाद्य रामं दशरथात्मजम् ॥

पदविभागः :- जनकानां, कुले, कीर्तिं, आहरिष्यति, मे, सुता, सीता, भर्तारं, आसाद्य, रामं, दशरथात्मजम् ॥

अन्वयक्रमः :- मे, सुता, सीता, दशरथात्मजम्, रामं, भर्तारम्, आसाद्य, जनकानां, कुले, कीर्तिं, आहरिष्यति।

प्रतिपदार्थः :- मे - నా యొక్క, सुता - కుమార్తె యైన, सीता - సీత, दशरथात्मजम् - దశరథుని కుమారుడైన, रामं - రాముని, भर्तारम् - భర్తగా, आसाद्य - పొంది, जनकानां - జనకుని యొక్క, कुले - కులమునందు कीर्तिं - కీర్తిని, आहरिष्यति - తీసుకొని రాగలదు.

भावः :- నా కుమార్తెయైన సీత దశరథుని పుత్రుడైన రాముని భర్తగా పొంది మా వంశమునకు కీర్తిని తీసుకొని రాగలదు.

* * *